## మన భవిష్యచ్చక్రం మద్రాసు యిరుసుమీదనే తిరగవలసివుంది.

# మద్రాసు మనం విడిచిపెట్టరానిది

### రాష్ట్రనిర్మాణం అంటే కొళ్ళగొంప నెత్తిని పెట్టుకు పోవడం !

" ఆంధ్రయువకుల్లారా ! సర్కార్లకూ, రాయలసీమకూ, నెల్లూరికీ చెందిన వర్థమానచంద్రుల్లారా ! పదండి. మద్రాసులో ప్రవేశించండి, అక్కడ ఆంధ్రులసంఖ్యే హెచ్చు అనిపించండి. మద్రాసు జీవంఅంతా ఆంధ్రులచేతులో వుండనిపించండి "

రచయిత :

## పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

(ప్రబుద్ధాంధ్ర సంపాదకులు.)

ఆంధ్రరాష్ట్రం కావాలని వుబ టపడడమే కాని, మనవారు, ద్రాసుమాట తలవడమే లేదు. మన భవిష్యచ్చక్రం మద్రాసు యిరుసుమీదనే తిరగవలసి వున్న గుర్తించడం లేదు.

మద్రాసు నగరం, ఆదిలో, ధ్రదేశంలోదే అనేమాట అలా చుదాం.

ఆదిలో, అక్కడ, మన ఆంధ్రు కే పెద్దసంఖ్య అనీ, మనదే పై ఖ్య అనీ అనేమాట కూడా గా వుంచుదాం.

మద్రాసు, ఇటు ఆంధ్రరాజ్యా అటు అరవరాజ్యానికీ చివళ్ళ ది. కాని, ఆంధ్రుల రక్తం క్కడే గడ్డకట్టుకుపోయింది.

మనం ఆంధ్రరాష్ట్రం కోరుతూ న్నాము. అరవలున్నా అలా కరాష్ట్రం కోరతా రనుకుందాం.

వారు కోరకపోయినా, మనం విడిపోతే వారికి ప్రత్యేకరాష్ట్రం యేర్పడనే యేర్పడుతుంది.

అప్పుడు, మనం, మనరాజధాని, అనంతపురంలోనో, యిటు బెజవాడలోనో పెట్టుకుంటా మనకుందాం.

అరవలు, తమరాజధాని, అటు తంజావూరిలోనో, యిటు తిరుచునాపల్లిలోనో యేర్పరుచుకుంటా రనుకుందాం.

ఇక మద్రాసు యేమవుతుందీ ?

నిజానికి, యీ రెండు రాజ్యాల రాజధానులూ స్థలాంతరాలకు వెళ్ళిపోవడమే వస్తే యిక అది యెవరి దయినా వొకటే.

కాని అది అలా జరుగుతుందా?

అది సంభవమా ?

మద్రాసంటే రాజధానిగానే నిర్మించబడ్డ నగరం. రాజధానిగానే వృద్ధిపొందిన నగరం

రాజధానికి వుండవలసిన హంగులన్నీ పూర్తిగా యేర్పడ్డ నగరం.

మద్రాసులో వున్న దివ్యభవనాలన్నీ, రాజభవనా లన్నీ, బ్రహ్మాండమైన ఒక్కొక్క ప్రతిష్ఠాపనయొక్క కార్యస్థానా లన్నీ, వొక్కొక్క చదరపుగజం వేలకొద్దీ పోసికొని, లక్షలకొద్దీ ఖరీదు చేసేటట్టు తయారుచేసిన బజారు అంతా, పాడుపెట్టి, నాశనం చేసి, నేలమట్టంచేసి మళ్ళీ అరవలూ మనమూ చెరొక రాజధానీ మొదణ్ణుంచీ నిర్మించుకుంటా మంటే బ్రిటిషుపార్లమెంటువా రొప్పుకుంటారా ?

అరవలో, మనమో — ఎవరో వొక రది స్వాధీనపరుచుకుని, రెండోవారు మరొక నగరం నిర్మించుకోడానికి బదులు ఉభయులూ దాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతా మనడం ఉన్మాదలక్షణం కాదూ?

ఇప్పు డున్న పరప్రత్యయనేయ స్థితిలో మనం విడిచిపెట్టివచ్చేసినా అరవలు విడిచిపెడతారా? మనం దాన్ని, వారి కొక్కరికే ధారపోసి రావడం వివేకం అనిపించుకుంటుందా?

శ్రీబాగు వొడంబడిక యీ

పరిస్థితులకు ప్రతికూలంగా వుండడం మెరుగుదుము.

దాని ప్రకారం నడుచుకోకపోతే, రాయలసీమవారు, "మాకు రాష్ట్రమే వద్దు" అని విడిపోయే పరిస్థితు లేర్పడతా యంటే శ్రీబాగు ఒడంబడికనే మేము శిరసా వహిస్తాము.

రాయలసీమవారు సంతృప్తులు కావడమూ, యావదాంధ్రులూ ఒకటి కావడమూ, ఆంధ్రరాష్ట్రం యేర్పడడమూ వస్తే వీటి ముందు మద్రాసునగరం అరవలపాలు చెయ్యవలసివచ్చినా మేము విచారించము.

కాని, శ్రీబాగు ఒడంబడిక సవరించవలసిన అవసరం లేదూ?

దాన్ని సవరించడాని కవకాశాలు లేవూ?

భారం అంతా రాయలసీమ వారి మీద వున్నది.

చిత్తూరు నెల్లూరి వారిమీద కూడా చాలా పూచీవున్నది.

అయితే: ఆవుభయులకూ అనుమానాలూ, అసంతృప్తీ, స్పర్థా మళ్ళీ తలయెత్తకుండా వుండే ఒట్టు నిజాయితీ కనపరచవలసిన—ఔదార్యం ప్రకటించవలసిన—ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు వేసి దోహదం చెయ్యవలసిన బాధ్యత మన సర్కారులవారి మీద వున్నది.

ఇలాగ, అందరిమీదా తలోక భారమూ వుండడంవల్ల, ఇప్పుడు ఆంధ్రజాతి అంతా యేకమై, సంఘీభావం వల్ల కలిగే శక్తిని సహజమైన సత్తాతో మిళితం చేసి అభ్యుదయము పరంపరాభివృద్ధి సాధించుకోవలసి వున్నది.

ఏతావతా:

మద్రాసు మనది.

"మాది" అని బ్రిటిషువారిని ఒప్పించడానికి తగిన అవకాశాలూ, ఆధారాలూ కూడా వున్నవి.

ఇక కావలసిం దల్లా కచ్చితంగా మాట్లాడడం. మొగమాటపడక పోవడం

భల్లూకప్పట్టు పట్టడం.

శ్రద్ధ అంతా దానిమీద కేంద్రీకరించడం.

అన్నిటికీ మూలం యితరోద్యమాలకంటే మన కిదే ప్రధానమైన దని స్థిరపరుచుకోవడం.

"యశో వా, మృత్యుర్వా" అని దీక్షపట్టి కార్యక్రమం ప్రారంభించడం.

ఇంత చేసినా ఫలితం కలగ దనితోస్తుందా? అప్పుడు వేమవరపు రామదాసుపంతుగారి ప్రతిపాదన స్వీకరించడం

ఎలా గయినా మనం మద్రాసు విడిచిపెట్టడానికి వీలులేదు. విడిచిపెడితే చాలా చిక్కు లున్నవి.

చెన్నపట్నం అంటే నరకమా?

చెన్నపట్నం మన రాజ్యంలోది. మన దేశంలోది. మనది.

అది మన చెన్నప్పనాయని పేరిట నిర్మించబడ్డది.

మన పాలకు డైన గవర్నరు అక్కడున్నాడు.

అక్కడ మన హైకోర్టున్న
మన విశ్వకళాపరిషత్తున్ను అక్క
వున్నది.

మన వ్యాపారం అక్కడ
గారం పండిస్తున్నది.

ఆర్థికరాజకీయవిషయాల
మన జీవనస్రవంతి అక్కడ ప్రా
భం అవుతున్నది.

కాని, చెన్నపట్నం అంటే
వాళ్ళకి భయం.

మనవాడు అక్కడికి వెళ్ళలే
వెడితే వుండలేడు.

ఇప్పటికిన్నీ సముద్రాలు దా
బర్మా వెడతాడు. ఆఫ్రికా
తాడు. ఇంకా యెక్కడ కెక్క
కో వెడతాడు, కాని చెన్నపట
కేసి చూడడు.

ఏం?

అక్కడ ముళ్ళున్నాయా?

అడుగుపెడితే అక్క
పోతామా?

అది నరకమా?

ఆశ్చర్యకరంగా వున్న దిది.

మన కున్న పెద్దనగరాలు
డు.

మొదటిది చెన్నపట్నం, రెం
ది హైదరాబాదు.

రెండూ రాజధానులు.

మన తాహతుకి సరిపో
లక్ష్మీనిలయాలు.

అయితే యేమి లాభమూ

చెన్నపట్నం అరవలు ఆక్ర
చుకున్నారు. హైదరాబాదు ము
రాష్ట్రీలు స్వాధీనపరుచుకున్నా

మద్రాసు ఇప్పుడు, మనకి దే

ని దేశం. హైదరాబాదు ఖండం ని ఖండం.

హైదరాబాదులో ఎక్కువ ఖ్య అయినా మనకున్నది. కాని న్నపట్నంలో అది కూడా పోగొ కున్నాము.

ఏఆఫీసు చూసినా, ఏఫర్మ ాసినా, ఏకంపెనీచూసినా, ఏ త్తి చూసినా చెన్నపట్నంలో వలేవున్నారు. అన్నింటిలోనూ నవాళ్లు తక్కువ. మనవాళ్లు లే నే ఎక్కువగా వున్నవి.

గోవిందప్పనాయకవీధి, గిడ్డంగి , బండరువీధి, మింటువీధి, చై బజారు—అన్నీ ఆంధ్రప్రాబల్యం వుండ... ఇప్పుడవన్నీ గుజరాతీ క్రమించారు, మార్వాడీ లాక్ర ంచారు. కిల్లీల దుకాణం దగ్గర ంచి, కాఫీహోటలు దగ్గరనుంచి ారంభించి డబ్బు సంపాదిస్తూ ద్ద వ్యాపారాలు కూడా వొక్కొ టే అరవలాక్రమిస్తున్నారు.

హో అండు కో, వావిళ్ళప్రె , ఆంధ్రపత్రికప్రెస్సు, లోధ్ర స్సు—మొదలైన తెనుగు ప్రె లు పెద్దవే కొన్ని వున్నవి, కాని వల ప్రెస్సులకు వెడితే గాని క్కడ తెనుగుపనులు కావు.

తరతరాలుగా అక్కడ నివసి న్న తెనుగువారున్నారు. మూ యాభై యేళ్ళకిందట అక్క వెళ్ళి స్థిరపడ్డవారుకూడా వు న్నరు. కాని వారి కెవరికీ జాతీ దృష్టి లేదు.

బస్సుకండక్టర్లు, బస్సుడ్రైవర్లు, ట్రాం కండక్టర్లు, ట్రాం డ్రైవర్లు, పోలీసు కానిస్టేబిల్సు, రిక్షావాళ్ళు, కూలీలు—కూడా తెనుగువాళ్ళు న్నారు, గాని అరవలలాగే వుంటారు. ఏసర్కార్లనుంచేనా, యేనెల్లూరినుంచేనా, యేరాయలసీమనుంచేనా, యేకాకతీయసీమనుంచేనా వెళ్ళిన మనవారిని వారు అరవంలో మాట్లాడుతూ దబాయిస్తారు.

పోనీ, యిక్కణ్ణుంచి వెళ్ళినవారేనా జాతీయదృష్టితో వున్నారేమో అంటే మొదణ్ణుంచీ—దరిమిలా అయినా చాలా కాలంనుంచీ అక్కడ వున్న మనవారిని చూస్తే చీదరించుకుంటారు. "మద్రాసు తెనుగువాడురా" అంటూ యీసడిస్తారు. తాము దేవేంద్రుడి కొడుకులమనీ, మహామహుల మనీ విర్రవీగుతూ నవ్వులపాలవుతూ వుంటారు.

ఉన్న వారందరూ యిలాగ గుంటపువ్వులు పూస్తూవుంటే కొత్తవారు అక్కడికి వెళ్ళి వుండడం చాలా తక్కువ.

అరవలలో ఏమాత్రం ప్రతిభ వున్నవాడయినా మద్రాసు ప్రవేశిస్తాడు. ఎంత గతిలేనివాడయితే అంత తొరగా ప్రవేశిస్తాడు.

దమ్మిడీలతో రోజు గడుపుతాడు. సంపాదిస్తాడు. స్థిరపడతాడు. ఇల్లు కడతాడు. మద్రాస్ సిటిజెన్ అయిపోతాడు. ఇక అక్కణ్ణుంచి కదలడు.

మనవాడు వెళ్ళనే వెళ్ళడు. వెడితే డబ్బున్నవాడే వెడతాడు. అక్కడ సంపాదించడం పెట్టుకోక ఇంటిదగ్గిరనుంచి తెప్పించుకుంటాడు. దర్జాగా ఖర్చుపెడతాడు. చివరికి ఖాళీపర్సుతో యింటికి వచ్చి చేబదు లిచ్చినవారికి నోట్లు రాస్తాడు.

ఇప్పుడు మద్రాసులో వున్న అరవలాయర్లలో, అరవడాక్టర్లలో, అరవవర్తకులలో, అరవపనివారిలో, అరవగుమాస్తాలలో అరవఆఫీసర్లలో, అరవఎడిటర్లలో చాలామంది—అందరూ అని చెప్పవచ్చు—జిల్లాలనుంచి వచ్చి ప్రవేశించి స్థిరపడినవారే కాని తరతరాలుగా చెన్నపట్నానికి చెందినవారు కారు.

మన జిల్లాలలో హైకోర్టుకి అలంకారాలుగా వుండతగ్గ లాయర్లున్నారు అశ్వినీదేవతలను మించే డాక్టర్లున్నారు. ఇంకా అనేకరకాలవారున్నారు. కాని వొక్కరూ మద్రాసు ప్రవేశించరు.

ఇం తెందుకూ ?

మనలో రాజకీయంగా పనిచేసేవా రెందరో వున్నారు. "ఇతర ప్రాంతాలలో వొకొక్కడే వున్నాడు, కాని మా ఆంధ్రదేశంలో అనేకమంది నాయకులున్నా" రని మన పట్టాభిసీతారామయ్యగారు మొన్నమొన్ననే గాంధిగారికి చాలాసేపు బోధించి వచ్చారు. కాని వొక్కరూ మద్రాసు ప్రవేశించరు.

మద్రాసు మనకు రాజధాని.

[౮వ పుట చూడుడు.